## అనుమతి లేకుండా విశ్వశాంతి జూనియర్ కాలేజి కేంద్రంగా అడ్మిషన్లు తీసుకుంటున్న ఆల్ ఫోర్స్ ఆఫీస్ రూమ్ ను సీజ్




నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 20: నిజామాబాద్ నగరంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఆల్ ఫోర్స్ కాలేజి అంటూ ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లకు పాల్పడుతున్న విశ్వశాంతి కాలేజీ కేంద్రంగా ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి అడ్మిషన్లకు పాల్పడుతున్న విశ్వశాంతి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సంఘంలి ( AISA ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే స్పందించిన DIEO జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి విశ్వశాంతి కాలేజీకి వచ్చి నిబంధనలకు విరుద్ధంగా ఆల్ ఫోర్స్ కళాశాల పేరుతో ప్రచారాలు ఫ్లెక్సీలు తొలగించడం జరిగింది. .. అనంతరం ఆఫీస్ రూమ్ సంబంధించి తాళం వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో AISA జిల్లా కార్యదర్శి జ్వాల తదితరులు పాల్గొన్నారు.

## meoకు వినతి పత్రం సమర్పించిన ABVP నాయకులు



బోధన్ .ఎప్రెల్ 20(ప్రజా జ్యోతి ) శుక్రవారం రోజు తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో MEOకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలె నాగేష్ మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని ఆదిత్య హై స్కూల్ కి చెందిన బస్సు గురువారం రోజున బస్సు అతివేగంగా నడిపి డ్రైవర్ నిర్లక్ష్యం అలాగే స్కూల్ వారి నిర్లక్ష్యం ఏ విధంగా ఉందో పూర్తిగా తెలుస్తుంది రైలు వచ్చే సమయానికి గేట్లు పడ్డ కూడా బస్సు మధ్యలో తీసుకొని వచ్చాడు కావున దీనిపై వెంటనే డ్రైవర్ని తీసివేయాలి అలాగే స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో శివా , పిరాజి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి వాము దగ్ధం....

-తృటిలో తప్పిన ప్రమాదం...

రుద్రూర్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన నేమలి జగన్ అనే వ్యక్తి యొక్క గేదెల కొట్టం వద్ద గడ్డి వాము దగ్ధం అయింది. అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి వాముకు నిప్పంటించి ఉంటారనే అనుమానాలు వ్యక్తం



అవుతున్నాయని, గడ్డి వాము దగ్ధం కావడంతో తృటిలో ప్రమాదం తప్పిందని స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అటు వైపుకు వెళు న్న హనుమాన్ స్వాములు చూసి దగ్ధమైన గడ్డి వామును నీటితో ఆర్పి వేశారు.

# వీరశైవ సమాజ్ ఆధ్వర్యంలో ప్రారంభం అయినా 19 వ అఖండ శివనామ సప్తహా

బోధన్ .ఎప్రెల్ 20(ప్రజా జ్యోతి) వీరశైవ సమాజ్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణ శివాలయంలో 19వ అఖండ శివనామ సప్తాహ కార్యక్రమంలో శ్రీ సిద్ధి లింగప్ప స్వామి మల్లికార్జునప్ప స్వాములచే అర్చకులు రాచప్ప స్వామి, రాచప్ప, శివ లు ప్రారంభింప చేశారు. ఈ సప్తాహ కార్యక్రమము ఏడు రోజులు నిర్విరామముగా భక్తి, భజన, కీర్తన, శివనామ స్మరణతో నిర్వహించడం జరుగుతుంది. మొదటి రోజున ఉదయమే శివలింగానికి అభిషేక అర్చనలు, మండపం నందు పంచ పీఠ కళాశ స్థాపన, దీపారాధన చేసి, శివ పాఠ్, భజన చేసి పరమరహస్య పారాయణ పఠనమును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ 108 షటస్థల బ్రహ్మ మల్లికార్జున శివాచార్య స్వామీజీ, కౌలస్ పీఠాధిపతులులి విచ్చేసి గురువు యొక్క ప్రాముఖ్యత, విశిష్టతను, మహిమను గురించి ప్రవచించడం జరిగింది. ప్రతి వీరశైవులు శివచరలింగాన్ని మెడలో ధరించి, నుదుటిన బస్మాన్ని ధరించి అనునిత్యం శివనామ స్మరణమైన పంచాక్షరి మంత్రాన్ని జపిస్తే మోక్షం



లభిస్తుందని తెలియజేశారు. నాగనాథ్ రావు, లక్ష్మణ్ పటేల్, నర్సింగప్ప, ప్రకాష్ రావు, గంగాధరప్ప దంపతులచే స్వామివారికి పాదపూజ, మంగళ హారతినిచ్చి, అనంతరం ప్రసాద వితరణ చేయడం జరిగింది. మాతృమూర్తి సోదరిమణులు పితృమూర్తి సోదర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రవచన ఆశీర్వా దాలు తీసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శివాలయం చైర్మన్ కర్నే హను మాన్ రావు, వీరశైవ సమాజ్ ప్రతినిధులు శ్యామ్ రావు, రాజేశ్వర్ పటేల్, అజయ్ కుమార్, విట్టలప్ప, ప్రభు అప్ప, యాదవ రావు, శివకుమార్, గణపతప్ప, దిలీప్ కుమార్, ఓంకార్, తదితర ప్రముఖులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శేష సాయి లక్ష్మీనారాయణ ఆలయ వార్షికోత్సవాలు

సిరికొండ, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండల కేంద్రంలోని శేష సాయి లక్ష్మీనారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవాలు గత నాలుగు రోజులుగా జరుగుతున్న నేపథ్యంలో శనివారం రోజు ఆఖరి ఉత్సవంలో భాగంగా లక్ష్మీనారాయణుడికి ఘనంగా పూజలు, హోమాలు, నిర్వహించారు. అనంతరం భక్తులకు ఘనంగా అన్న సత్రం నిర్వహించారు. నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాలలో చివరి రోజు ఘనంగా నిర్వహించడంతో గ్రామస్తులు గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ



సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు బాదాల రామకృష్ణ, పారి పెళ్లి శ్రీనివాస్, రాజారెడ్డి, మురళి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో చేరిన ఎంపిటిసి

రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఎంపిటిసి గడ్డం స్వప్న తెలిపారు. శనివారం రెంజల్ మండలంలోని కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ,మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సమక్షంలో నీలా ఎంపీటీసీ గడ్డం స్వప్న ఆయన భర్త రాంచందర్ తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలల లోపే ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం ఎంతో అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. నీల మాజీ సర్పంచ్ రఘు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులుసాయి రెడ్డి, జావిద్, గంగా కిషన్, సాయిబాబా గౌడ్, రాములు, ,గయసుద్దీన్, లచ్చవార్ నితిన్, హాజీ ఖాన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### బారాస (కారు) దిగుతున్న కార్యకర్తలు

ఏర్గట్ల ప్రజాజ్యోతి ఏప్రిల్ 20 ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన బారాస (కార్) పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి బాల్కొండ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యములో మోర్తాడ్ లోని ప్రజా నిలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు శివనోళ్ల శివకుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై మండల కేంద్రానికి చెందిన కూరాకుల ముదిరాజ్ సంఘ సభ్యులు, బర్మా ముదిరాజ్ పెద్ద సంఘ సభ్యులు, ఒడ్డెర రెండు సంఘ సభ్యులు, గోసంగి సంఘ సభ్యులు కొంత మంది కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం0 లో మండల మరియు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేత




రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20 : మండలంలోని నీలా గ్రామానికి చెందిన ఓ బాధితుడు మొబైల్ పోగొట్టుకున్న దాన్ని స్వాధీనం చేసుకొని అందజేసినట్లు ఎస్సై ఈ.సాయన్న తెలిపారు. వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని నీలా గ్రామానికి చెందిన సందీప్ అనే బాధితుడు గత రెండు నెల క్రిందట మొబైల్ ఫోన్ను పోగొట్టుకున్నాడు. బాధితుడు సి ఈ ఐ ఆర్ ద్వారా మీ సేవలో ఫిర్యాదు చేపట్టగా, ఆ యాప్ ద్వారా సమాచారాన్ని సేకరించి మొబైల్ ఫోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని దానిని బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గణేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నామినేషన్ కు భారీ ఎత్తున తరలి రావాలి



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 20 : ఈనెల 22వ తేదీ సోమవారం రోజున నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నామినేషన్ కు భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలిరావాలని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రెంజల్ మండలంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... నిజాంబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నామినేషన్ వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రులు రావడం జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, రైతులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి పరిశీలన

సిరికొండ, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను స్థానిక తాసిల్దార్ రవీంద్రరావు శనివారం పరిశీలించారు. ముందుగా ఆయన పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యుదీకరణ, మంచినీటి సరఫరా, మైనర్ రిపేర్లు తదితర పనులను వాటి యొక్క పురోగతిని పర్యవేక్షించారు. అనంతరం మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందజేస్తున్నారా, లేదా అని వాకబు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం తిని చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు సునీత, యూసుఫ్ ఖాన్, అన్నపూర్ణ, మోతిలాల్, అబ్బయ్య, రాచర్ల గంగాధర్, రాజమణి, జమున తదితరులు పాల్గొన్నారు.